మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట





పాదయాత్ర నిర్వహిస్తున్న రేవంత్‌రెడ్డి (ఫైల్)



గిరిజన రైతు ఇంట్లో రొట్టె తింటున్న రేవంత్‌రెడ్డి (ఫైల్)



కొండారెడ్డిపల్లి గ్రామ చిత్రం



# రేవంత్‌రెడ్డి అనూ నేను..

- ముఖ్యమంత్రిగా కొండారెడ్డిపల్లి ముద్దుబిడ్డ - నేడు తెలంగాణ రెండో సీఎంగా ప్రమాణస్వీకారం - స్వగ్రామంలో సంబురాలు

**వంగూరు,డిసెంబర్ 6 ప్రభాతవార్త:** కొండారెడ్డిపల్లిలో పుట్టి పెరిగి కొడంగల్ ఎమ్మెల్యేగా రాజకీయ ప్రస్థానం మొదలైంది. కొండారెడ్డిపల్లి ముద్దుబిడ్డగా,కొడంగల్ దత్తపుత్రుడిగా, స్వతంత్ర్య అభ్యర్థిగా, ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్య లపై చట్ట సభలో మాటల తుటాలను వదులుతూ ప్రభుత్వా న్ని ప్రశ్నించిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాజీవ్ గాంధీ స్ఫూర్తితో అచ్చంపేట నుంచి రాష్ట్ర రాజధాని వరకు పాదయాత్ర చేసి ఊరూరా ఆడబిడ్డలు, రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలనుచట్టసభల్లో గళమెత్తించారు. పాదయాత్రలో రైతులను, రైతు కూలీల సమస్యలను పల్లెల్లో నిరుద్యోగులను,వ్యాపారస్థులను గ్రామస్తులను అప్యాయంగా పలుకరిస్తూ ప్రజా సమస్యలను వారితో దగ్గర బంధువై తెలుసుకున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా వెనుక బాటుకు కారణాలను తెలుసుకొని చట్టసభల్లో గళం వినిపించారు.నల్లమల్ల ముద్దుబిడ్డగా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదిగిన రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంతపు సమస్యలపు పూర్తిగా అవగాహన ఏర్పరుచుకున్నారు. నల్లమల్ల ప్రాంతంలో చాలీ చాలని జీవనం గడుపుతున్న చెంచుల జీవన విధానం, పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న చెంచులపై ఫారెస్ట్ అధికారుల గుసాయింపుపై పాదయాత్రలో కళ్లకు కట్టినట్లుగా పోడు భూముల సమస్యలను తెలుసుకొని చట్టసభలో గళం వినిపించి చెంచుల పోడు భూములకు పట్టాలు కల్పించే విధంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు పెంటల్లో జీవిస్తున్న ప్రజలకు విద్యా, వైద్యం దూరంగా వారి జీవన విధానం కొనసాగుతుందన్న విషయాన్ని తెలుసుకొని అటవీ ప్రాంతంలో జీవించే ప్రజలకు తాగు, సాగునీరు అందించడంతో పాటు జానెడు పుట్టను నింపుకునేందుకు కూడు, నిలువ నీడకు గూడ లేకుండా పడుతున్న ఇబ్బందులపై మౌళిక వసతులకై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. మన్ననూర్, అమ్రాబాద్, లింగాల, పదర మండలాల ప్రజలు సాగు, తాగునీరుకు దూరంగా ఉంటూ మైదానంలోని ప్రాంతాల రైతులకు ఉపాధి అవకాశాలు లేక పట్టణాలకు వలస బాట పట్టే తీరును శాసనసభలో తన గళాన్ని వినిపించి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన ధీరుడు రేవంత్‌రెడ్డి. రేవంత్‌రెడ్డి స్వంత మండలం వంగూరు అచ్చంపేట నియోజకవర్గంలో ఉండటం రవాణా పరంగా కల్వకుర్తికి దూరంగా ఉండటం వల్ల అటు ఇటు కాకుండా అభివృద్ధికి నోచుకోలేక పోయింది. కొండారెడ్డి పల్లి వంగూరు స్వంత మండలం కావడంతో రెండు జాతీయ రహదారులకు దగ్గరగా ఉన్న పరిశ్రమలు లేకపోవడం ఈ ప్రాంత అభివృద్ధికిఆమడ దూరంగానిలిచింది.ఈ మండలం లోని యువత ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. జాతీయ రహదారికి దగ్గరగా ఉన్నందున పరిశ్రమలకు అనుకూలంగా ఉండటంతో రేవంత్‌రెడ్డి నాయకత్వం స్వంతం మండలాన్ని పారిశ్రామికంగా, తాగునీటి పరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. పాలమూరు-రంగారెడ్డి పథకంలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అంతంత మాత్రంగా అందడం ఒక ఎత్తైతే డిండిలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద కాలువల నిర్మాణంలో భూములు కోల్పోయి ఉపాధి లేక కూలీలుగా మారిన రైతులకు నష్ట పరిహారం అందకపోవడం, పాదయాత్రలో తెలుసుకున్న విషయాలను ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజలకు కొంత వరకు పరిహారాన్ని అందించే విధంగా తన మాటల తుటాలతో ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పాదయాత్రను అచ్చంపేట నడిబొడ్డున ప్రారంభించిన పాదయాత్రతో కాలే కడుపుతో మండే ఎండలో చెమటోడ్చి పనిచేస్తున్నకూలీల సమస్యలనుతెలుసుకొని అనాడు కంటతడి పెట్టిన రేవంత్‌రెడ్డి... నేను సీఎం అవ్వగానే మీ కష్టాలన్ని కడతేరుస్తానని అచ్చంపేట ప్రజానీకానికి హామీ ఇచ్చారు. అచ్చంపేట ప్రజానీకానికి రేవంత్‌రెడ్డికి బాసటగా నిలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను 50వేల మెజార్టీతో భారీ మెజార్టీతో గెలిపించారు. ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ఒకేనియోజకవర్గానికి చెందిన వారు కావడంతో ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారమై ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి దిశగా మారుస్తారనే అకాంక్షతో అచ్చంపేట ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**కొండారెడ్డిపల్లిలో సంబురాలు:** తమ గ్రామానికి చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణస్వీకారం చేయనుండడంతో స్వగ్రామంలో సంబురాలు చేసుకుంటున్నారు. మా ఊరు బిడ్డ అంటూ అందరూ ఆనందంలో మునిగితేలుతున్నారు. తమ గ్రామ రూపురేఖలే మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆడబిడ్డలు బతుకమ్మలు, బొడ్డెమ్మలు ఆడి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

పొలం గట్లపై కూర్చొని మహిళా రైతులతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి (ఫైల్)



# చీకటి రోజులు తొలగిపోయాయి

- దౌర్జన్యాలకు, దోపిడీలకు, గుండాయిజానికి చోటులేదు
- వెలుగు నింపే రోజులు వస్తున్నాయి : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 06 ప్రభాతవార్త:** ప్రజా జీవితంలో చీకటి రోజులు తొలగిపోయాయని ఇక వెలుగు నింపే రోజులు వస్తున్నాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. మహబూబ్‌నగర్ ప్రజానీకం నా జీవితంలో మరిచిపోలేని మెజార్టీతో నాకు అఖండ విజయం అందించారని, అందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.మహబూబ్‌నగర్‌లో ఉండే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇక నుంచి నియోజకవర్గ ప్రజల క్యాంపు కార్యాలయం అని, ప్రజలకు ఏ ఆపద ఎదురైనా స్వయంగా తనను సంప్రదించాలన్నారు. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని చెప్పారు. ఇకనుంచి దౌర్జన్యాలకు, దోపిడిలకు గుండాయిజానికి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో చోటులేదని ఆయన చెప్పారు. నియోజకవర్గ ప్రజలంతాఒక కుటుంబంగాకలిసి మెలిసి జీవిద్దామని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోనిమైనార్టీ వర్గాల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని,ఆయన ఈసందర్భంగా హామీఇచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి అందరం కలసి బాటలు వేద్దామని, ప్రతి ఒక్కరి సల హాలు,సూచనలు తీసుకుంటూ ముందుకు పోదామని ఆయన చెప్పారు.

**రేణుకా ఎల్లమ్మ దర్శనం...**
మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవారిని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సిరాజ్‌ఖాద్రి,మాజీ మహిళ అధ్యక్షురాలు బెక్కరి అనిత, మాజీ జిల్లా యువజన అధ్య క్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్ర కుమార్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్‌అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# కస్తూర్బాలో సమగ్ర పర్యవేక్షణ కార్యక్రమం



సమగ్ర పర్యవేక్షణలో బోధనను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్, మండల నోడల్ అధికారి



**వీపనగండ్ల,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్, మనీ కంట ఆధ్వర్యంలో సమగ్ర పర్యవేక్షణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో కస్తూర్బా పాఠశాలల యొక్క పనితీరును,విద్యార్థులకు అందిస్తున్న విద్య మౌలిక వసతులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి సమగ్ర పర్యవేక్షణ కార్యక్రమం చేప ట్టామని తెలియజేశారు.స్పెషల్ ఆఫీసర్ అరుణ అధికారి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులు నిద్రించే గదులను,తరగతి గదులను,టాయిలెట్స్,శానిటైజర్,విద్యార్థులకు అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు.విద్యార్థులకు విద్యను ఏవిధంగా బోధించాలని అంశం పైన మండల పరిధిలోని ప్రతి పాఠశాల నుండి పాఠ్యాంశం వారిగా ఉపాధ్యాయులతో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించడం జరిగింది.ఇలాంటి శిక్షణతో విద్యార్థులకు మెరుగైన విద్యను,మెరుగైన మౌలిక వసతులు కల్పించవచ్చని జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది తెలిపారు.ఈకార్యక్రమంలో మండలమోడల్ అధికారిశ్రీనివాస్‌రెడ్డి,సిఆర్పి వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగమయ్య కాలనీవాసుల నిరసన

**బిజినేపల్లి,డిసెంబరు 6 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం హయాంలో మంజూరైన సిసి రోడ్డు పనులు చేపట్టేందుకు అవసరమైన మెటీరియల్ తరలిస్తుండగా లింగమయ్య కాలనీవాసులు బుధవారం నిరసన చేపట్టారు. కాలనీ సమీపంలో మెటీరియల్ డంపు చేసిన కాంట్రాక్టర్ ప్రభుత్వం మారడంతో బిల్లులు రావేమోనన్న అనుమానంతో సిమెంట్ తరలిస్తుండగా అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని లింగమయ్య కాలనీలో ఎన్నికల ముందు మంజూరైన అండర్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తి చేశాడు. సిసి రోడ్డుపనులు మొదలు పెట్టేలోపు ఎన్నికల కోడ్ రావడంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గత ప్రభుత్వంలో మంజూరైన పనులకు కొత్త ప్రభుత్వం బిల్లులు ఇస్తుందో లేదోనన్న భయంతో కాంట్రాక్టర్ డంప్ చేసిన మెటీరియల్‌ను తరలించేందుకు వాహనాలతో రావడంతో కాలనీవాసులు అడ్డుకున్నారు. విషయం తెలిసిన గ్రామ ఎంపిటిసి మంగి విజయ్, మాజీ ఉపసర్పంచ్ గంగనమోని కురుమయ్యలు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడగా వారం, పది రోజుల తర్వాత పనులు చేపట్టాలని సూచించినట్లు చెప్పడంతో కాలనీవాసులు శాంతించారు.



సిమెంట్ తరలించొద్దని ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

# 24 గంటలు అందుబాటులో ఉంటా..

- కార్యకర్తలు మనోనిబ్బరం వీడొద్దు
- విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 6 ప్రభాతవార్త:** కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, మనోనిబ్బరం వీడొద్దని ఎక్సైజ్ పర్యాటకశాఖ మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భారాస పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విస్తృతస్థాయి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరై శ్రీనివాస్‌గౌడ్ మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలు ఎవరు కూడా భావోద్వేగానికి గురి కావద్దని అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకునేలా ప్రవర్తించవద్దని హితవు పలికారు.ఈ సమయంలో కార్యకర్తలు చాలా సంయమనం పాటించాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు.తనకు గతంలో కన్నా కార్యకర్తలతో గడిపే సమయం పుష్కలంగా లభించిందని, ఎప్పుడు తన తలుపు తట్టిన సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటానన్నారు. అధికార పక్ష నాయకులు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని భారాసా పార్టీ కార్యాలయంలో తాను ప్రతినిత్యం అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమలో మున్సిపల్ ఛైర్మన్ కె.సి. నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, జెపిఎన్‌సి రవికుమార్, మల్లు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా..

**-నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్6 ప్రభాతవార్త:** ప్రజా తీర్పును గౌరవిస్తూ నాగర్‌కర్నూల్ ప్రజలకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, ఎవరు కూడా అధైర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొనిఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అన్ని వేళల్లో అండగా ఉంటానని, తన ట్రస్ట్ ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, అన్ని రకాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదే విధంగా గత 86 రోజులుగా వచ్చిన ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న మర్రి అన్న క్యాంటీన్‌ను పరిశీలించి భోజనం చేయడానికి వచ్చిన వారికి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. అన్ని దానాల్లోను అన్నదానం గొప్పదని, పేదల కోసమే మర్రి అన్నక్యాంటీన్‌ను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు.క్యాంటీన్‌లో నిరంతరం ప్రజలకు భోజనం అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

# అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నాను : మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నామని, గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. కల్వకుర్తి ప్రజానీకానికి, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు నాకు పనిచేసిన వారికి ఓట్లు వేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు శాసనసభ సభ్యుడిగా 3సార్లు నాకు అవకాశమిచ్చారని, ప్రజల సహకారంతో కల్వకుర్తిని అభివృద్ధి పథంలో నడిపించానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంగా రేవంత్‌రెడ్డికి అవకాశం రావడం గొప్ప శుభపరిణామమని, మన ప్రాంత బిడ్డకు సీఎంగా అవకాశం రావడం పట్ల పార్టీలకతీతంగా ప్రజలు హర్షిస్తున్నారని, రేవంత్‌రెడ్డి సీఎంగా పదవి కాలాన్ని పూర్తి బాధ్యతతో నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు అందించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్



# మిషన్ భగీరథ నీటి సరఫరాకు బ్రేక్



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్6, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడనుండనున్నట్లు అధికారులు జడ్చర్ల మున్సిపల్ కమిషన్ తెలిపారు. సిగ్నల్ గడ్డ వద్ద ఎల్ఐసీ ఆఫీస్ వద్ద రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నందునా 6,7,13,21,22,23,24,25,27 వార్డుల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా చేయడం సాధ్యం కాదని కావునా ప్రజలు సహకరించాలని కమిషన్ వెల్లడించారు. రోడ్డు పనుల కారణంగా అప్పటి వేసిన మిషన్ భగీరథ పైపులను తొలగించి మళ్లీ వేయాల్సి ఉన్నందునా నీటి సరఫరా ఇబ్బంది ఏర్పడుతుంది.

# 15,481 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు

**మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్**



బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 6 ప్రభాతవార్త:** జడ్చర్లలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో 15,481 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆయన సందర్శించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి ప్రస్తుతం వరిలో సన్నరకాలు మరియు దొడ్డు రకాల ధరలు తెలుసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు మార్కెట్‌లో ఆరబోసిన వడ్లు తడవకుండా టార్పలిన్ కవర్లతో కప్పుకోవాలని సూచించారు. ఇంకా పంటలు కోయని రైతులు రెండు లేదా మూడు రోజులు ఆలస్యంగా కోయాలని సూచించారు. ఇప్పటివరకు బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో 15481 మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు జరిగిందని తెలియజేశారు. ఈ సందర్శనలో మార్కెట్ కమిటి సెక్రెటరీ శ్రీనివాసులు, జడ్చర్ల మండల వ్యవసాయ అధికారి బి. గోపినాథ్, ఏఈఓ నర్సింలు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి అలంపూర్ ఎమ్మెల్యేగా..

**ఉండవెల్లి,డిసెంబరు 6 ప్రభాతవార్త:** అలంపూర్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై 30,573 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన విజయుడు ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అనుచరుడుగా కొనసాగిన అతను ఎమ్మెల్యే టికెట్ దక్కించుకుని రాజకీయ అరంగేట్రం చేశారు. ఉద్యోగానికి రాజీనామా చేసి ఏ మాత్రం రాజకీయఅనుభవం లేకున్నా తొలిసారి బరిలో నిలిచి గెలుపొందారు.



అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

## గోపల్ దిన్నె గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో



నర్సరీని, గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో కథలప్ప

**వీపనగండ్ల,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని గోపాల్ దీన్ని గ్రామంలో,మొక్కల పెంపకం సంబంధించిన నర్సరీని, గ్రామ పంచాయతీ భవన పనులను కథలప్ప పర్యటనలో భాగంగా పరిశీలించారు.అదేవిధంగా గ్రామానికి రోడ్డు మార్గాన ఇరువైపులా చెట్ల పెంపకానికి అనువైన ప్రదేశాలను పరిశీలించి మొక్కలను నాటాలని సర్పంచ్ విజయ్‌ని కోరారు.రెండు రోజుల నుండి వర్షం కురుస్తున్నందున మొక్కలు పెంపకం కోసం విత్తనాలు నాటే పనిని త్వరగా పూర్తి చేయాలని,విత్తన పెంపకాన్ని కన్వర్షన్ చిన్న బ్యాగుల నుండి పెద్ద బ్యాగులోకి మార్చి పనిని త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. 2023,2024 సంవత్సరానికి సంబంధించి మొక్కల పెంపు పనులను, ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సర్పంచ్ విజయ్ కుమార్‌కు చెప్పడం జరిగింది.అదే విధంగా వీపనగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు,టెక్నికల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏ.పీ.వో శేఖర్ గౌడ్,గ్రామ కార్యదర్శి విక్రమ్,టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పానగల్ ఎస్ఐ



**పాన్‌గల్,డిసెంబర్6,ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ వ్యక్తి కుటుంబానికి బాసటగా నిలిచి వారి కుటుంబాన్ని మానవత్వంతో పాన్‌గల్ ఎస్సై వేణు ఆదుకున్నారు.వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన గడ్డం బాలపీర్ (30) వృత్తిరీత్యా డ్రైవర్‌గా పనిచేస్తూ,ఇటీవలరోడ్డు ప్రమాదంలో మరణించాడు,కాగా మరణించిన బాలపీరు కుటుంబ స్థితిగతులను తెలుసుకున్న పానగల్ ఎస్సై వేణు చలించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు 100 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మృతి చెందిన బాల పీర్ భార్య శారద ఇటీవలే ఆడ శిశువుకు జన్మనిచ్చారనీ. వారి కుటుంబ పరిస్థితిలు తెలుసుకొని సహకరించినట్లు ఆయన తెలిపారు.

**ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి :** ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్‌ను ధరించి వాహనాలను నడపాలని ఆయన కోరారు.కేవలం హెల్మెట్ ధరించకపోవడంతోనేఇటీవల జరిగినరెండు ప్రమాదాలకు సంబంధించిన బాధితులు తలకు గాయం కావడంతోనే మృత్యువాత పడ్డారని అన్నారు.అన్నారంకు చెందిన బాలపీరు కూడా హెల్మట్ ధరించి ఉంటే బ్రతికేవాడని అన్నారు.ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సిందిగా ఎస్సై వాహన చోదకులకు కోరార.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వైభవోపేతంగా కోటి శివలింగాల ప్రతిష్ఠ మహోత్సవాలు



పూజలో పాల్గొన్న భక్తులు

**కొత్తకోట,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో కోటి శివలింగాల ప్రతిష్ట మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. బుధవారం పదవరోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కోటి శివలింగాల ప్రతిష్టలోపాల్గొన్నారు.మొదట అర్చకులు వేదపండితులు వేమంత్రాలతో రుద్రహోమం చేయించి పూర్ణాహుతి సమర్పించి మహామంగళహారతి సమర్పణ చేసి తర్వాత 20 శివకోటి మంత్రాల ద్వారా పదకొండు వేల లింగాలు రూద్రపారయణంతో పూజలు చేసి తమ స్వహస్తాలతో ప్రతిష్ట చేసుకొన్నారు.అనంతరం భక్తులకు ఆలయకమిటీ అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రూమాళ్ళమహేశ్వర్ ఆలయ ప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్ ఆలయ అర్చకులు జగదీష్ స్వామి,అనిల్ స్వామి,రూమాళ్ళజగదీశ్వర్ స్వామి మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరి బీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా తాలూకా కమిటీ ఎన్నిక

**కొల్లాపూర్,డిసెంబరు 06 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం స్థానిక కెఎల్ఐ అతిథి గృహంలో జరిగింది. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వినోద్ ఎన్‌టవి, అధ్యక్షుడిగా ఎం. రాజేందర్‌గౌడ్ (రాజు) సాక్షిటివి, ఉపాధ్యక్షులుగా కె.పుల్లయ్య వి6 న్యూస్,కేశవులు టిన్యూస్, ప్రధాన కార్యదర్శిగా సురేష్ టివి9, ప్రచార కార్యదర్శిగా రాజేష్‌గౌడ్ 99 న్యూస్, కోశాధికారిగా నర్సింహ ఐన్యూస్,సహాయ కార్యదర్శిగా శేఖర్ టివి5, చాంద్‌పాషా 10 టివి, కమిటి సభ్యులుగా గోవింద్ ఈటివి,రాయుడు సివిఆర్, ప్రదీప్ 6టివి, వెంకటేష్ హెచ్ఎంటిఇలను ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్ (రాజు) మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్లస్థలాల కోసం పోరాటం చేస్తున్నారని ఆ సమస్యను వీలైనంత త్వరగా స్థానిక ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసేదిశగా వేగంగా అడుగులు వేస్తాననితెలిపారు.జర్నలిస్టుల హక్కుల కోసం వారి సమస్యల పరిష్కారంకోసం పోరాటంచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు అందరు పాల్గొన్నారు.

## జాతరలో కోడెదూడల వేలం

**కోయిల్‌కొండ,డిసెంబరు6 ప్రభాతవార్త:** శ్రీ కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన జాతర కొనసాగుతుంది. జిల్లా, పల్లె ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారిని దర్శించుకున్న అనంతరం మొక్కుల రూపేణా స్వామికి కోడెదూడలను సమర్పించడం ఆనవాయితీ. భక్తులు సమర్పించిన కోడెదూడలను బుధవారం ఆలయ అధికారులు వేలంపాట నిర్వహించారు. 34 కోడెదూడల వేలంలో ఒక లక్ష 79 వేల రూపాయలు ఆదాయం రావడం జరిగిందని ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు.



## మహిళలకు కుట్టు మిషన్‌పై ఉచిత శిక్షణ

**కోయిల్‌కొండ,డిసెంబరు 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో మహిళలకు కుట్టు మిషన్‌పై ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని యునైటెడ్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించడం జరుగుతుందని శిక్షణా నిర్వాహకులు రవిందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి విజయలక్ష్మి సత్యరెడ్డిలు ప్రారంభించారు. గ్రామంలో 20 మంది మహిళలను ఎంపిక చేసి ఉచిత కుట్టు మిషన్‌పై శిక్షణ ఇస్తూ శిక్షణా కాలం పూర్తయిన తర్వాత రూపాయలు 15 వేల విలువగల కుట్టుమిషన్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని శిక్షణా నిర్వాహకులు రవిందర్‌రెడ్డి తెలిపారు. మహిళలకు టైలరింగ్ నేర్పించడంతో పాటు మగ్గం వర్క్‌ను కూడా నేర్పించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల వయసుగల మహిళలు నుంచి 28 సంవత్సరాల వయసు గల మహిళలందరికి ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ నిర్వాహకులు రవిందర్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని మహిళలకు యునైటెడ్ స్వచ్ఛంద సంస్థవారు ఉచిత కుట్టు మిషన్‌పై శిక్షణనివ్వడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి విజయలక్ష్మి, సత్యరెడ్డిలు అన్నారు.కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆంజనేయులు

## కాంగ్రెస్‌తో అభివృద్ధి సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యం పురుడుపోసుకుంది
- జీఎంఆర్ గెలుపు కొత్తకోట అభివృద్ధికి మలుపు
- గడీల పాలన అంతమొందించేందుకు మార్పు కోరుకుంది
- మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు,

11వ వార్డు వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ జేఎమ్ మిషేక్

**కొత్తకోట,డిసెంబర్6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అందుకే ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ పురుడుపోసుకుందని మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు,11వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి జేఎమ్ మిషేక్ అన్నారు.బుధవారం కొత్తకోటలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ జీఎంఆర్ గెలుపు కొత్తకోట అభివృద్ధికి మలుపు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు గుడీల పాలన సాగిందని దానిని అంతమొందించేందుకు రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని తెలిపారు.చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అవినీతి లేని సుపరిపాలన అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.జీఎంఆర్ గెలుపు కోసం కొత్తకోట మున్సిపాలిటీలోని 11వ వార్డు సభ్యులకు అలాగే ధన్యవాదాలు తెలిపారు.కొత్తకోటమున్సిపాలిటీలో అవినీతి,దౌర్జన్యం, అహంకారంతో కూడిన పాలన సాగుతోందని మండిపడ్డారు.వాటిని అంత మొందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంసిద్ధంగా ఉన్నారని వాళ్ళు చేస్తున్న అవినీతిని ప్రజల ముందు పెడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ పాలనలో 6 గ్యారెంటీలు ప్రజలకు చేరవేసేవిధంగా పని చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, బీమా ప్రాజెక్టులు,ఉచిత విద్యుత్,ఆరోగ్యశ్రీ పథకాలు ఇంకా కళ్ళముందు ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర 2వ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డికి అవకాశం రావడం సంతోషించతగ్గా విష యమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాచకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతుందనిసంతోషం వ్యక్తంచేశారు. నియోజక వర్గంలోని కొత్తకోట మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామా లను జీఎం ఆర్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ది చేసుకుందామని తెలిపారు.



మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మిషేక్

## ప్రజాతీర్పును గౌరవిద్దాం.. కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దు

**బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్**

**బాలానగర్,డిసెంబరు 6 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థలో గెలుపు ఓటములు సహజమని బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్ అభిప్రాయపడ్డారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండల కేంద్రంలోని వైస్ ఎంపిపి వెంకటచారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలు తీసుకొచ్చి అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించిందని అన్నారు. అయితే బిఆర్ఎస్ కొన్ని చిన్నచిన్న కారణాలను ప్రతిపక్షం భూతద్దంలో చూయించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయడంతో సామాన్య ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండున్నర శాతం మాత్రమే ఓట్ల తేడా ఉందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని 15కిపైగా ఎమ్మెల్యే అభ్యర్థులు కేవలం ఎనిమిది వందల తేడాతో ఓటమిపాలైన విషయం గమనించాలన్నారు. తిరిగి బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించాలని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని వారు భరోసానిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేయాలని, లేనిచో ప్రజల తరపున హామీల అమలు కోసం బిఆర్ఎస్ పార్టీ ప్రతినిత్యం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అలాగేకాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలకు పాల్పడితే ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలతరపున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఆరు నెలల పాటు కాంగ్రెస్ పార్టీ పరిపాలన విధానాన్ని గమనిస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నం శ్రీనివాస్‌రావు, పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలునాయక్, బాలానగర్ గ్రామ అధ్యక్షుడు రవికుమార్, టిఆర్ఎస్ నాయకులు దేగవత్ రవిందర్‌నాయక్, శ్రీనివాసచారి, ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు రమేష్‌నాయక్, రాజునాయక్, గోపినాయక్, చందునాయక్,రవినాయక్, దస్రునాయక్, పులియానాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్

## అచ్చంపేట మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఎన్నిక

**అచ్చంపేట, డిసెంబర్6 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, నార్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, రాష్ట్ర మహాసభ కార్యదర్శి విసనకర్రల చంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్‌ల సమక్షంలో నూతన కమిటీ అధ్యక్షులు ఆకుతోట లక్ష్మినారయణ, ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీధర్,ఉపాధ్యక్షులు నరేష్,కోశాధికారి వాడకట్టు వినోద్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మండలంలో ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బలుస శ్రీరాములు, జూలూరి సత్యనారాయణ, చిదంబరం, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, అచ్చంపేట మండలనాయకులు కొరివి శేఖర్, కామిశెట్టి శ్రీనివాస్, పాపిశెట్టి నరసింహ, విజయ్‌కుమార్, అశోక్, రమేష్, నరసింహారావు, ప్రకాష్, కూన విజయ్‌తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు తదితరులు ఉన్నారు.



నూతనంగా ఎన్నికైన కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, కెటిఆర్‌ను కలిసిన అలంపూర్ కొత్త ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల,డిసెంబరు 06 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గం నుండి కొత్తగా ఎన్నికైన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను, మాజీ మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలంపూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామరెడ్డి తన మద్దతుదారుడు విజయుడుకు బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఇప్పించుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్‌పై 30 వేల573 ఓట్లభారీ మెజార్టీతో అలం పూర్ కొత్త ఎమ్మెల్యేగా విజయుడును గెలిపించుకున్నారు.ఎమ్మెల్యేగా విజయుడు గెలుపొందడంతో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కెసి ఆర్‌ను అలాగే తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో అలంపూర్ కొత్త ఎమ్మెల్యే విజేయుడును వారు అభినందించారు.



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అలంపూర్ నూతన ఎమ్మెల్యే విజయుడు

## మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

**బిజినపల్లి,డిసెంబరు 06 ప్రభాతవార్త:** బిజినేపల్లి ఆనందగిరి కొండపై వెలిసిన ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలతో అయ్యప్ప ఆలయం అయ్యప్ప శరణుఘోష మధ్య ఓలలాడింది. మహబూబ్‌నగర్ ఆర్టీసి డిపో మేనేజర్ సుజాత అయ్యప్ప స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహులయ్య అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్య ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనామావళి జరిపారు. పదునెట్టాంబడి ప్రత్యేక పూజలు నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు. ప్రత్యేక పూజల్లో పులెందర్‌రెడ్డి, ఇండ్ల శ్రీను, సురెందర్, కుమ్మరి శ్రీను,కుమ్మరి రాజు, భానుప్రకాష్‌రెడ్డి, తుమ్మల వెంకటయ్య, గుబ్బరవి, ఈర్లశ్రీకాంత్,నరెందర్ తదితరఅయ్యప్పమాలాధరణస్వాములు ఉన్నారు.



అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నా స్వాములు

## రూ.3181ధర పలికిన ఆర్ఎన్ఆర్ ధాన్యం

**దేవరకద్ర,డిసెంబరు6 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డు కు బుధవారం రైతులు 337 క్వింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాలుకు రూ.3181 ధర పలికింది. అతి తక్కువగా రూ.2819 ధర పలికింది.అలాగే రైతులు 53 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాలుకు రూ.2073 ధర పలికింది. అలాగే అతితక్కువగా 2012 ధర పలికింది. అలాగే 5 క్వింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అతిఎక్కువగా రూ.5329 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

**దేవరకద్ర,డిసెంబరు6 ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధాన దేవాలయలో ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది.ఈ నెల 24 నుండి 28 వరకు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.ప్రతి ఏడాది స్వామి వారు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉత్సవాలలోని ప్రధాన ఘటమైన స్వామి వారి రథోత్సవం 26న జరుగనుంది.దీనికి గాను దేవస్థానం వద్ద భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం వ్యవస్థాపక వంశీయులు,అర్చకులు,మేనేజర్ తెలిపారు.స్వామి వారి ఉత్సవాలకు జిల్లా నుండే గాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఉత్సవాలకు దేవరకద్ర నుండి చిన్నరాజమూర్ వరకు ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడుపుతుంది.

## దేవాలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం



ఆలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి చింతల పురుషోత్తం రావు రూ.25,116లను తన తల్లి రఘునందనదేవీ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలోగౌడ సంఘం నాయకులు మద్ది అంజయ్యగౌడ్, సాయిలుగౌడ్, నాగేష్‌గౌడ్, వెంకటయ్యగౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## నిరంకుశ పాలనపై వచ్చిన తీర్పు ప్రజా విజయం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డి**

**వెల్దండ, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ నిరంకుశ పాలనపై వచ్చిన తీర్పు ప్రజా విజయమని, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్‌రెడ్డే కావడం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంఅవినీతి, నిరంకుశవిధానాలకు ప్రశ్నించిన ప్రజాస్వామిక వాదులపై అక్రమంగా కేసులు బనాయించారని, అట్టి ప్రభుత్వానికిప్రజలుచరమగీతం పాడికాంగ్రెస్ ప్రజాపాలనను తీసు కొచ్చామని, ప్రజలందరికి6గ్యారెంటీలతో ప్రజలకెంతోఉపయోగపడు తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చీమర్ల అర్జున్‌రెడ్డి

## ఎస్సీలపై దాడులు..రాజకీయ కక్ష్య సాధింపే



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**వంగూరు, డిసెంబర్ 06 ప్రభాతవార్త:** వంగూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో 3వ తేదీన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించడంతో ఆ గ్రామానికి చెందిన ఎస్సీలు రాజకీయంగా ఎదుగుతున్నారనే దురుద్ధేశ్యంతో బీసీ వర్గానికి చెందిన వారు చెన్నయ్య, దశరథంలపై అమానుషంగా దాడి చేసి గాయపరిచి అవమానపర్చడం సిగ్గుచేటుకరమని మాల మహానాడు సంఘం నాయకులు విమర్శించారు. తుమ్మలపల్లి గ్రామంలో చోటు చేసుకున్న సంఘటనపై మాల మహానాడు సంఘం దృష్టికి తీసుకొని రావడంతో మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గాలకు చెందిన ప్రజలను, నాయకులను చులకనగా చూడకుండా, దాడులు చేయకుండా, కులానికే పరిమితం కాకుండా రాజకీయ,ఇతర సమస్యలపై ఎదుగుతున్న మాపై దాడులు చేయడం అమానుషమని,ఇకపై ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలపై దాడులు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు విష్ణు, నాయకులు భగవంతు, మల్లేష్, అంతయ్య, చెన్నయ్య, నందు, సైదులు, కృష్ణయ్య, జగన్ తదితరులు ఉన్నారు.

## జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు

**గద్వాల ప్రతినిధి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం ఉండవెల్లి నందు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాల యందు పిజిటిజిటి గణితం జూనియర్ లెక్చరర్ హిస్టరీ, ఆర్ట్ క్రాఫ్ట్ తెలంగాణ మైనార్టీస్ గురుకుల కళాశాల గద్వాల యందు జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరనైనదని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి యం.ప్రసాద్ రావు బుధవారం ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల మహిళ అభ్యర్థులు తేది 12.12.2023 లోగ దరఖాస్తులను తెలంగాణ మైనార్టీస్ గురుకుల కళాశాల గద్వాల యందు సమర్పించగలరు. మిగతా వివరాలు సెల్ నెంబర్ 7331170829 , 8099059007 సంప్రదించగలరు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి

**గద్వాల ప్రతినిధి డిసెంబర్6 ప్రభాతవర్తి:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అంతా సిద్దంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యఅదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ వివిధ జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్ లకు ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదనపు సీఈవో లోకేష్ కుమార్ గూగుల్ మీడ్‌లో వివిధ జిల్లాల రెవీన్యూ కలెక్టర్‌లు మరియు సిబ్బందితో మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్ని కలు సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు.అలాగే జిల్లాల్లో ఎంత మేరకు ఈవీఎమ్,వీవీప్యాట్‌ల అందు బాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని అవస రం పడుతాయో తెలియజేయాలని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ నిర్వహణ ధృవపత్రం, సీ కేటగారీ మెటీరియల్స్, రీకౌన్సిలేషన్ రిపోర్ట్, ఎఫ్ఎల్‌సీ ఫస్ట్ లెవల్ చెకింగ్‌లపై జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాల్లో మిగిలి ఉన్న ఈవీఎమ్స్, వీవీ ప్యాట్‌ల వివరాలు అందజేయాలని కోరారు. రాష్ట్రఎన్నికల సంఘం అడిగిన అన్ని వివరాలతో టెక్నికల్ బృందం,సీసెక్షన్ అధికారులు త్వరలో అందజేస్తారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన విధంగానే రాబోయే పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సిబ్బంది అంతా సిద్దంగా ఉంటామని ఆయనతెలిపారు. ఈ సమావేశంలో చైతన్య, భరత్, తదితరులు ఉన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా

**గద్వాల ప్రతినిధి డిసెంబర్6 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని రచించిన డా.భీంరావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గద్వాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని మహనీయుడు అంబేద్కర్ విగ్రహానికి జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ పూజ్యమైన బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్, మాజీ మార్కెట్ చైర్మన్ బండ్ల లక్ష్మీదేవి చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ బాబు, ఇషాక్, రామలింగేశ్వర కాంళ్లే, తుమ్మల నరసింహ, ఈశ్వర్, శ్రీనివాసులు, వెంకటస్వామి గౌడ్, తిమోతి, ఆనంద్, ఎల్లప్ప, శ్రీను, రవి, నవీన్, సామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కల్వకుర్తి, డిసెంబర్ 06, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు, ఆయా యువజన సంఘాలు, తెలంగాణ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాల మహానాడు నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్య క్షులు రావుల శ్రీనివాసులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనుల కోసం రాజ్యాంగం రచించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించారు. రిజర్వేషన్లను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరు ఆయన సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటే రాజ్యాధికారం దానంతట అదే వస్తుందని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రజా ప్రతినిధులై పదవులను అనుభవిస్తున్న ఎస్సీ,ఎస్టీ బీసీలు తమ ప్రజలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పలువురు అన్నారు. అదే విధంగా ప్రభుత్వా సుపత్రిలోని రోగులకు బెండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ద న్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, కౌన్సిలర్లు బోజిరెడ్డి, సైదులుగౌడ్, యాదమ్మ శ్రీను, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, నాయకులు శేఖర్, సత్యనారాయణ, బంగారి, జంగయ్య, రాజు, రుక్మోద్దిన్, ముజ్జు,మూర్తి, పంబాల శేఖర్, లక్ష్మయ్య, నేరటి మల్లేష్, నరేష్, చిత్తారి శ్రీనివాసులు, వెంకటయ్య, గజ్జ శేఖర్, రాజుగౌడ్, శ్రీధర్, కిరణ్, బండారి శ్రీనివాసులు, తోటపల్లి భీముడు తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 06 ప్రభాతవార్త:** స్వతంత్ర భారత మొదటి న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం ఆయన కృషి చేశారని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత పయనించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధ అమర్, పట్టణ ఎస్సీ అధ్యక్షుడు ఏర్పుల నాగరాజు, చంద్ర కుమార్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, సహ కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఉండవెల్లి,డిసెంబరు 06 ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని రచించిన డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాక సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. దళిత కుటుంబం వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు6 ప్రభాతవార్త:** కుల రహిత జాతీయవాదం ప్రతిఒక్కరి బాధ్యత అని అలహాబాద్ యూనివర్సిటీ ప్రొ॥ డా. చంద్రయ్య గోపాణి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి డిసెంబర్ 6ను పురస్కరించుకుని పాలమూరు యూనివర్సిటీలో సెమినార్ హాల్‌లో పొలిటికల్ విభాగం ఆధ్వర్యంలో కుల రహిత సమాజం జాతీయవాదం అనే అంశం మీద ఇన్వైటెడ్ టాక్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యవక్తగా డా. చంద్రయ్య గోపాణి హాజరై ప్రసంగించారు. ఇప్పటికి కుల వివక్షత ఉందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, జాతీయ వాదాన్ని కులంతో ముడిపెట్టకూడదని, కులరహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యతని, భారతదేశ పౌరులందరు చట్టం ముందు సమానమేనని అన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, హెచ్‌ఓడి డా. కుమారస్వామి, అధ్యాపకులు డా. విజయభాస్కర్, డా. సోమేశ్వర్, కరుణాకర్‌రెడ్డి, రవికుమార్, శివ, లింగం విద్యార్థులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ పాలమూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డా.బీఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు. బుధవారం బాబాసాహేబ్ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి, నాయకులు పాల్గొన్నారు.

**లింగాల,డిసెంబరు 06 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

**లింగాల,డిసెంబరు 6 ప్రభాతవార్త :** అచ్చంపేటలో ఎమ్మెల్యేగా గెలుపొందిన డా. చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని లింగాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకొని పనిచేస్తూ, కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేసి అచ్చంపేటలో 50 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షఫీ, పూజారి భాస్కర్, ముక్తార్, శ్రీశైలం, శివ, రఘుపతి, రాథోడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు పలకల పంపిణీ

**కల్వకుర్తి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం పరిధిలోని ఎల్లికట్ట అంగన్‌వాడీ కేంద్రంలో మన సేవా సమితి అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ,మన సేవా సమితి సభ్యులు సైదులుగౌడ్, రాజేశ్,మణెమ్మ,ఆయాలు శాంతమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

## అయోధ్య నుంచి అక్షింతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్6, ప్రభాతవార్త:** అయోధ్యలోని సీతారామచంద్రస్వామి మందిరం నుంచి అక్షింతలు పాలమూరుకు చేరుకున్నాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం పాలమూరులోని శివశక్తినగర్‌లోని శివాలయం వద్దకు వెళ్లి అక్కడ పూజల అనంతరం విశ్వహిందూ కార్యాలయానికి శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీజిల్లా అధ్యక్షుడు జిచంద్రయ్య,సభ్యులు హనుమంతు, హరిప్రసాద్, విఘ్నేష్,రాచర్ల జనార్దన్,శ్రీధర్‌బాబు,సి హనుమంతు,హరిప్రసాద్,జి సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బాబాసాహెబ్ భారత రాజ్యాంగ పితామహుడు డా.బీంరావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతిని మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడ వాడలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు, అధికారులు అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జడ్చర్ల సిగ్నల్ గడ్డ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. జోహార్ బీఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలు చేశారు. జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సభ్యురాలు జయమ్మ,లత,లవాణ్య, శిరీష,గౌరి, సుమతి, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ పాల్గొన్నారు.

**బిజినేపల్లి,డిసెంబరు6 ప్రభాతవార్త:** డా.బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో సొంతం కాదని ఆయన అందరివాడని ఎంపిటిసిల సంఘం జిల్లా కన్వీనర్ మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగి విజయ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి ప్రజల అవసరాలు, హక్కులను తెలిపిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు, హక్కులు కల్పించడమే కాదు విధులను కూడా సూచించిన వ్యక్తి అని చెప్పారు. కుల, మత రహిత ఆధునిక భారతావనికి కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. దళితుల నాటి సమాజంలో ఉన్న వివక్షను పారద్రోలడానికి అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని, అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఆర్థిక వేత్తగా కూడా ఎంతో గుర్తింపు పొందారని, పారిశ్రామికీకరణ,వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మిన వ్యక్తి డా. బిఆర్ అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అవంతి శంకర్, లావణ్య నాగరాజు, ఉప సర్పంచ్‌లు మిద్దె రాములు, చికొంద్ర రాములు, విల్సన్, నరసింహ, నిరంజన్‌యాదవ్, అనిల్‌గౌడ్, నాయినోళ్ల నరెందర్‌గౌడ్, పరశురాములు, పులిమల్లేష్, సిద్ధుల శివ, మహేష్, జగన్, రాజు, చిరంజీవి, ఉదయ్ పాల్గొన్నారు.

**భూత్పూర్,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత,బడుగువర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీంరావ్ అంబేద్కర్ 68వ వర్ధంతిని భూత్పూర్‌లో బుధవారం ఆయా పార్టీల నేతలు,పలు సంఘాల నాయకులు,సభ్యులు ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకుచెందిన నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ నేతృత్వంలో నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు, గడ్డం ప్రేమ్,సత్తూర్ అశోక్‌గౌడ్,రాము రాథోడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,గడ్డం శ్రీనివాసులు,మాల వెంకటేష్‌తో పాటు మైనార్టీ నాయకులు పొన్నకల్ మహిమూద్,మొహ్మద్ అహ్మద్,సత్తూర్ వెంకటేష్,సత్తూర్ తిరుపతయ్య గౌడ్,మండి ఆటో వెంకటయ్యలు,కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులుతో పాటు నాయకులు మంగలి వెంకటనారాయణ, సంజీవరెడ్డి,హరియానాయక్,మొయిన్,జహంగీర్‌లు,బీజేపీ నుంచి పట్టణ అధ్యక్షుడు గంగాపురం రవీందర్,సదానంద్,పట్నం శ్రీను,రాముతో పాటు పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అంతకు ముందు నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే పల్లెలు, పట్టణాలు,రాష్ట్రంబాగుపడతాయని డాక్టర్ బీఆర్అంబేద్కర్ పేర్కొన్నారని, అంబేద్కర్ ఆశయాల మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్నిఏర్పాటు చేసుకోగలిగామని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు.

**నారాయణపేట ప్రతినిధి,డిసెంబరు6 ప్రభాతవార్త:** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక మక్తల్‌లోని అంబేద్కర్ చౌరస్తా భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ గొప్ప సాంఘిక సంస్కర్త, సామాజిక ఉద్యమకారుడని, బిసి గణనను చేపట్టేలా బిసి ప్రజలందరు అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేసి బిసి గణనను సాధించుకోవడం అంబేద్కర్ ఆశయాలను సాధించినట్లే అన్నారు. మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొల్లపల్లి నారాయణలు మాట్లాడుతూ జీవితకాలం మొత్తం పేదలకోసం పని చేసిన గొప్ప నాయకుడని ఆయన చేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, సహాయ కార్యదర్శి రవికుమార్,సాంస్కృతిక కార్యదర్శి పరంజ్యోతి, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,శ్రీనివాసులు, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు దత్తాత్రేయ అడ్వకేట్, పోలప్ప, కాంగ్రెస్ పార్టీ మక్తల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రెం అంజప్ప, గొల్లపల్లి నారాయణ, జుట్ల ఆనంద్, చెన్నప్ప, బ్యాగరి సురేష్, పోర్ల నర్సింలు, పోర్ల నరెందర్, బైని నరసింహ, పుట్ట ఉదయ్,బిఆర్ఎస్ నాయకులు కర్రం కృష్ణ, జుట్ల అంజప్ప,ఎలిగండ్ల బాలప్ప,కరెం మల్లేష్,కోరినరసింహ,మాజీ కౌన్సిలర్ కర్రెమ్ హనుమంతు, కోళ్ల వెంకటేష్, నర్సింలుగౌడ్, గొల్లపల్లి నారాయణ ఆర్టివి, మొగులప్ప కౌన్సిలర్, శంకరమ్మ కౌన్సిలర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు జీర్గాల నాగేష్, కెవిపిఎస్ నాయకుడు కొలిమి రాములు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కర్రెన్ రవికుమార్, కర్రం సురేష్‌కుమార్, హర్షవర్ధన్, తేజ, జగ్గలి నరసింహులు, భానుప్రకాష్, కర్రెమ్ నాగరాజు, నాని పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ,డిసెంబరు 6 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి.కృష్ణఅన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుమ్మడి రాజకుమార్, బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్,నాయకులు పానుగంటి నగేష్,కె.రాజు,డి.నారాయణగౌడ్, వడన్న, బి.రవి, శివ, సత్యం, జి.బాలరాజు, జి.శంకర్, నందు టైలర్ వడన్న తదితరులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ,డిసెంబరు6 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుదామని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవిందర్, ఆది ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్‌లు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిల్‌కొండలో గల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలు మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళి



జడ్చర్లలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో..



బిజినేపల్లిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు, నాయకులు





భూత్పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



అమరచింతలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు











కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి నాగరాజు ఆధ్వర్యంలో కొనసాగింది. అంబేద్కర్ ఆశయ సాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ అధ్యక్షుడు గౌస్, నాయకులు ఎం.రామస్వామి, విక్రమ్ తేజ్‌గౌడ్, రహమాన్ పాల్గొన్నారు.

**ఉప్పునుంతల,డిసెంబరు6ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరుపుకున్నారు. ఉప్పునుంతల గ్రామఅంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పాతుకుల కురుమయ్య, మండల అధ్యక్షులు బొల్లె లక్ష్మయ్యల ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలకు పలువురు పాల్గొని అంబేద్కర్‌కు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ఆశయాల అడుగు జాడల్లో నడవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అరుణా నరసింహారెడ్డి, సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు,శ్రీధర్,పాతుకుల రామచంద్రయ్య, కొండల్,శేఖర్, గణేష్,రేణయ్య, భాస్కర్,కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు మద్ది తిరుపతిగౌడ్, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, సాలయ్య, కృష్ణయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, అల్లాజీ, ఆనంద్, రమేష్, పరమేష్,మల్లయ్య,సుధాకర్, లింగస్వామి, మహేష్ పాల్గొన్నారు.

**వెల్దండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలో హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి ప్రక్కన గల అంబేద్కర్ విగ్రహానికి వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్‌లు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత, ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చీమర్లఅర్జున్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి,మట్టవెంకటయ్యగౌడ్, తక్కళ్లపల్లి శేఖర్, వెంకట్‌రెడ్డి, పుల్లయ్య, కిష్టాలు, రామకృష్ణ, సమీర్ అహ్మెద్ షేక్, జగన్,జయరాంతో పాటు తదితరులు ఉన్నారు.

**కొత్తకోట,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ కర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు కొత్తకోటలో బుధవారం కాంగ్రెస్,బిఆర్ఎస్ అంబేద్కర్ సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా మున్సిపాలిటీ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌలిక,తహశీల్దార్ బాల్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని,కమిషనర్ శ్రీనివాసులు,వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,కాంగ్రెస్ నాయకులు కో ఆప్షన్ సభ్యులు మిషేక్,పల్లెపాగు ప్రశాంత్,బోయజ్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మెస్త్రి శ్రీను,ఎల్లపల్లి నరేందర్ రెడ్డి,కృష్ణ రెడ్డి,గొల్లబాబు,బాలస్వామి,డబ్బా సలీం,లతీఫ్,రాములుకృష్ణారెడ్డి,భాస్కర్,జేఆర్ కుమార్,డేవిడ్ రాజ్, ఇస్రాయిల్,నవీన్,సంద వెంకటేష్,సాయిలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత,డిసెంబర్ 6,ప్రభాతవార్త :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం అమరచింత మునిసిపాలి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బస్టాండ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి,అయూబ్ ఖాన్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను,సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,అరుణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,కేజీ మహేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు,శ్యామ్,మాజీ సర్పంచ్,పురం వెంకటేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఏకే వెంకటేశ్వర్ రెడ్డి,ప్రకాశం, విష్ణు, హనుమంతునాయక్,వెంకట్ రెడ్డి,జానిప్ట్,తిరుపతి పాల్గొన్నారు.

**అడ్డాకుల,డిసెంబరు6 ప్రభాతవార్త:** అడ్డాకుల మండల భారత రాజ్యాంగం రచించిన డా. బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి సీనియర్ నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రజలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాలలో అత్యంత ముఖ్యమైన వ్యక్తులతో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయమోహన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫి,టౌన్ ప్రెసిడెంట్ పరశురాములు, ఉప సర్పంచ్ జి. శ్రీనివాస్‌రెడ్డి, దశరథరెడ్డి, భీమన్నయాదవ్, శేఖర్‌రెడ్డి, వేగనాథ్, మోహన్, జగదీశ్‌చారి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, యూత్ ప్రెసిడెంట్ రమేష్, శరవంద, మాసన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉండవెల్లి,డిసెంబరు6 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావులలో అగ్రగణ్యులు, భారత దేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించిన అస్తమించని మేదా సూర్యుడు అని డా.బిఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈ వెంకట్‌గౌడ్, సిపిఎం నాయకులు సింగరాజు మద్దిలేటి, అయ్యన్న, మక్తర్‌భాష, ఎస్‌కె నయుం, చాంద్‌భాషా, బాలరాజు, సి.రవి, టైలర్ రాముడు, సూరిబాబు, సిఐటియు నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**వీపనగండ్ల,డిసెంబర్ 6,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలోని గోపల్ దిన్నె గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కథలప్ప,గ్రామ సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ..రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని,యువతి యువకులు అంబేద్కర్ ఆదర్శంగా తీసుకొని విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శేఖర్‌గౌడ్,కంప్యూటర్ ఆపరేటర్ అమీర్ కార్యదర్శి విక్రం పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం





అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

